డ్రైనేజీ నిర్మాణంపై అధికారులతో చర్చిస్తున్న శ్రీధర్‌రావు

పల్లగుట్టలో డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

చిల్పూరు, డిసెంబర్ 9 : మండలంలోని పల్లగుట్టలోని ప్రధాన రహదారిలో డ్రైనేజీ నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టారు. 'రహదారి పైనే డ్రైనేజీ నీరు.. వాహనదారుల పాట్లు' శీర్షికన సోమవారం 'నమస్తే తెలంగాణ'లో కథనం రావడంతో అధికారులు స్పందించారు. ఇక్కడి నుంచే చిల్పూరు, కృష్ణాజిగూడెం, ఫతేపూర్, గార్లగడ్డ తండా, మల్లన్న గండి ప్రాంతాలకు నిత్యం వాహనదారులు వెళ్తుంటారు. పల్లగుట్ట రహదారిపై డ్రైనేజీ నీరు నిల్వ ఉండడంపై కథనం రావడంతో పంచాయతీరాజ్ ఏఈ రజిత, చిల్పూరు దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు సోమవారం గ్రామాన్ని సందర్శించారు. రహదారిపైకి డ్రైనేజీ నీరు రాకుండా మురుగు కాల్వ నిర్మాణంపై ప్రతిపాదనలు చేశారు. త్వరలోనే పనులు చేపట్టేలా ఉన్నతాధికారులకు నివేదిస్తామని వారు తెలిపారు. దీంతో 'నమస్తే తెలంగాణ'కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

బచ్చన్నపేట, డిసెంబర్ 9 : ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మురళీకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలను ఆయన సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెడుతలేరని వివరించారు. వివిధ గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక నానా పాట్లు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆఖిల్, సూర్య, శ్రీధర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

27, 28 తేదీల్లో సీపీఎం జిల్లా మహాసభలు

సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

రఘునాథపల్లి, డిసెంబర్ 9: స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కమిటీ సభ్యుడు పొదల నాగరాజు కోరారు. మండలంలోని ఖిలాషాపురంలో సోమవారం నిర్వహించిన సమావేశానికి గోలన్‌కొండ చక్రపాణి అధ్యక్షత వహించారు. నాగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ప్రయోజనాలు విస్మరించి రైతులు, కార్మికులకు వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తున్నాయన్నారు. పెట్రోలియం ఉత్పత్తుల ధరలను తగ్గించకపోవడంతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, శాఖ కార్యదర్శి శాగా యాదగిరి, నాయకులు బీమగోని చంద్రయ్య, రవి, బక్క ఎల్లయ్య, బత్తోజు రవికుమార్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు గిరిజన విద్యార్థి

గుగులోత్ శోభన్‌బాబు

పాలకుర్తి, డిసెంబర్ 9: మండలంలోని మల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న గుగులోత్ శోభన్‌బాబు జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 7, 8 తేదీల్లో జిల్లా కేంద్రంలోని ధర్మకంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీల్లో శోభన్ అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 31, జనవరి 1, 2 తేదీల్లో ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో జరిగే క్రీడల్లో శోభన్ పాల్గొంటారని టెన్నిస్ వాలీబాల్ సెక్రటరీ తేజవత్ మోహన్ తెలిపారు. కాగా శోభన్‌బాబును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, ANKALLA ANITHA (Old Name) H.No.3-160 Venkatraopalli (B), Tekumatla Mdl, Jayashankar Bhupalpally Dist-506356, T.S. Changed my name as ANKALLA VANITHA W/o ANKALLA SWAMY (New Name). for all purpose.
NTW-000

పేరు మార్పు
నేను అనగా మహేందర్ కర్ర, తండ్రి: దశరథం కర్ర, వ: 45 సంలు, వృత్తి: వ్యవసాయం, నివాసం : ఇం.నెం. 2-111, గ్రామం : ములకపల్లి, మండలం: మొగుళ్లపల్లి, జిల్లా: జయశంకర్ భూపాలపల్లి, తెలంగాణ. పిన్: 506366. నా పూర్వపు పేరయిన మహేందర్ కర్ర వాడకాన్ని మార్చుకుంటున్నాను. కావున ఇప్పటి నుండి నా పేరు కర్ర మహేందర్ రెడ్డి గా మార్చబడుచున్నది. దీని ప్రకారమే ఇక మీదట నాయొక్క రికార్డులో మరియు లావాదేవీలలో ఈ పేరు ప్రకారమే జరుపబడును.
- కర్ర మహేందర్ రెడ్డి

SKY ASSOCIATES- WANTED
★Area collection executives, Telecallers,Experience is not required Locations: Warangal, Narsampet, Wardhannapeta, Thorrur, Parkal, Mulugu, Ghanpur,-Cont 9491465729
NTW-332306

WANTED
★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బచ్చన్నపేటలో పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

దేవరుప్పుల ఠాణాలో మాజీ సర్పంచ్‌లు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో పోలీస్ స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

హైదరాబాద్‌లో నిరసన తెలుపుతున్న మాజీ సర్పంచ్‌లు

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

- పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ 'చలో అసెంబ్లీ'
- శాంతియుత నిరసనపై కాంగ్రెస్ సర్కారు దమనకాండ
- సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిపై మాజీ సర్పంచ్‌ల నిరసన
- సమస్యలపై నిలదీస్తే గొంతునొక్కుతున్నారని ఆగ్రహం

బచ్చన్నపేట, డిసెంబర్ 9 : గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లు సోమవారం చలో అసెంబ్లీ చేపట్టారు. ఈ నేపథ్యంలో వారు హైదరాబాద్‌కు వెళ్లకుండా తెల్లవారుజామునే బచ్చన్నపేట ఎస్సై హమీద్ ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ శాంతియుత ఆందోళనకు వెళ్తున్న తమను అరెస్ట్ చేయడం సరికాదని మండిపడ్డారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నదని తెలిపారు. బిల్లులు చెల్లించే వరకూ ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వడ్డేపల్లి మల్లారెడ్డి, ఎండీ కలీల్‌ఆజాం, పర్వతం మధుప్రసాద్, కోనేటి స్వామి, మీస అయిలుమల్లు పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండలంలోని పలువురు మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా ఆదివారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ముందస్తు అరెస్ట్ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టయిన వారిలో నల్లగుంట తండా మాజీ సర్పంచ్ బానోత్ రాజన్న, సింగరాజుపల్లి మాజీ సర్పంచ్ గోపాల్‌దాస్ మల్లేశ్, మన్‌పహాడ్ మాజీ సర్పంచ్ వర్రె మధుయాదవ్, ధరావత్ తండా మాజీ సర్పంచ్ బానోత్ గేమానాయక్, చినమడూరు మాజీ సర్పంచ్ భర్త వంగ వెంకటేశ్వర్లు ఉన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మాజీ సర్పంచ్‌లను రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్ట్ చేయించడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ అన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ మాజీ సర్పంచ్‌లు చలో అసెంబ్లీ చేపడితే పరిష్కరించకుండా మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేయించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మాజీ సర్పంచ్‌లు అప్పులు చేసి పనులు చేయించారని, కానీ నేటికీ బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా బిల్లులు చెల్లించకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు అనుమాల మల్లేశం, రాజు, పరశురాములు, మండల యూత్ అధ్యక్షుడు గుండె మల్లేశ్, కనకం గణేశ్ పాల్గొన్నారు.

పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

జఫర్‌గఢ్ పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : చలో అసెంబ్లీకి వెళ్లకుండా మండలంలోని సాగరం, సూరారం, కునూరు గ్రామాల మాజీ సర్పంచులు గాదె ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, ఇల్లందుల కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని జఫర్‌గఢ్‌లోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ సర్పంచ్‌లు విలేకరులతో మాట్లాడుతూ తమను పోలీసులు ఆదివారం అర్ధరాత్రి తీసుకొచ్చి సోమవారం మధ్యాహ్నం వరకు ఠాణాలో ఉంచారని తెలిపారు. పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మండలంలోని పెద్ద తండా(బీ) మాజీ సర్పంచ్ జర్పుల మోజీ బాలునాయక్, పెద్ద తండా(కే) మాజీ సర్పంచ్ లావుడ్యా దేవానాయక్‌ను సోమవారం తెల్లవారుజామున పోలీసులు ఆదుపులోకి తీసుకున్నారు. అనంతరం పాలకుర్తి ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పోలీసు పాలన కొనసాగిస్తున్నారని వారు మండిపడ్డారు.

హైదరాబాద్‌లో మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

జనగామ రూరల్, డిసెంబర్ 9 : పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ చలో అసెంబ్లీకి వెళ్తున్న జిల్లాలోని మాజీ సర్పంచ్‌లను హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా నేటికీ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను విడుదల చేయడం లేదని పేర్కొంటూ నిరసన తెలిపేందుకు వెళ్తుండగా బేగంబజారు పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం జనగామ మండల మాజీ అధ్యక్షురాలు బొల్లం శారద మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మాజీ సర్పంచులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని కోరితే అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించారని మాజీ సర్పంచ్‌లు మండిపడ్డారు.

హైదరాబాద్‌లోని బేగంబజార్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న జనగామ మండల మాజీ సర్పంచులు

క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి : ఆర్డీవో

సమావేశంలో ఆర్డీవో వెంకన్న, అధికారులు

జనగామ, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ) : అన్ని వర్గాల పండుగలను తెలంగాణ ప్రభుత్వం సముచితమైన రీతిలో నిర్వహిస్తోందని, అందులో భాగంగా క్రిస్మస్ వేడుకలను సైతం ఘనంగా జరుపాలని జనగామ ఆర్డీవో వెంకన్న అన్నారు. సోమవారం ఆర్డీవో కా ర్యాలయంలో జిల్లా స్థాయి ఆర్గనైజింగ్ కమిటీ, నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారులు, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, క్రైస్తవ మత పెద్దలతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో గుర్తించిన చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహణ కమిటీ ద్వారా జరుగుతాయన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.2 లక్షల చొప్పున జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.

క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

క్రిస్మస్ వేడుకలు నిర్వహించేందుకు నియమించిన ప్రత్యేక అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై పాస్టర్లు, తహసీల్దార్లు, అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. క్రిస్మస్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ పాల్గొన్నారు.

రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన సొసైటీ చైర్మన్

జనగామ, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన రియాజ్‌ను సోమవారం జనగామ పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సిటీ గ్రంథాలయ చైర్మన్ కే ఉపేందర్‌రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు.

రియాజ్‌తో నిమ్మతి మహేందర్‌రెడ్డి

సోషల్ వెల్ఫేర్ కళాశాల ఎదుట బైఠాయించిన బీఆర్ఎస్ శ్రేణులు

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటం

గురుకులబాటలో బీఆర్ఎస్ నేతలు

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 8 : గురుకులాల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకూ పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్వీ నియోజవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి అన్నారు. గురుకులబాటలో భాగంగా మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాలను సోమవారం బీఆర్ఎస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోకి వెళ్లకుండా ప్రిన్సిపాల్ గేట్‌కు తాళం వేసి అడ్డుకోగా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన గేటు ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పురుగుల అన్నం, నీళ్ల చారు వద్దు అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. లకావత్ చిరంజీవి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గురుకులాలు, హాస్టళ్లలో నాణ్యత లేని భోజనం పెడుతుండడంతో విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని తెలిపారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పలువురు మృతి చెందారని గుర్తుచేశారు. ముక్కిన బియ్యం, కుళ్లిన కూరగాయలతో వంటలు చేస్తుండడంతో విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆయన వివరించారు. విద్యార్థులకు రుచికరమైన, ఆహారం అందించే వరకూ ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. అనంతరం ఆందోళనకారులను పోలీసులు బలవంతంగా అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటికొండ సురేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ చందర్‌రెడ్డి, కుంభం కుమార్, కనకం గణేశ్, మారేపల్లి ప్రసాద్, గోవిందు అశోక్ , గుండె మల్లేశ్, పగిడిపల్లి వెంకటేశ్, గాదె రాజు, ఎంద్రాల రంజిత్ పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

తరిగొప్పుల, డిసెంబర్ 9 : గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో దేవేందర్‌రెడ్డికి పంచాయతీ కార్యదర్శులు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేడయంలో ముందున్న తమపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు భుక్యా రాజేందర్, నాయకులు భుక్యా లింగం, జిల్లా అధ్యక్షుడు అమనగంటి మహేందర్, భాగ్యలక్ష్మి, మమత, రత్న, హరిత, మాధవి, రవీందర్‌గౌడ్, రాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలి

అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

జనగామ, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ) : తరగతి గదిలోనే భావిభారత శాస్త్రవేత్తలు తయారవుతారని, ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ సూచించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని సెయింట్‌పాల్స్ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన(ఇన్‌స్పైర్ 2024–25) నిర్వహించారు. అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఇన్ స్పైర్ పరిశీలకులు పింటు హతి, పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్ మారియా, విద్యా శాఖ అధికారి రమేశ్ పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పిల్లలను ప్రోత్సహిస్తే వారు బాధ్యతాయుతమైన పౌరులుగా మారుతారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా మార్చేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకోగా, జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు తయారు చేసిన 265 ప్రయోగాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఉపేందర్, డీసీఈబీ కార్యదర్శి చంద్రభాను, ఏసీజీఈ టీ రవికుమార్, జిల్లా సమగ్ర శిక్ష కో–ఆర్డినేటర్లు బొమ్మనబోయిన శ్రీనివాస్, తోట రాజు, నరసింహరావు, ఎంఈవోలు వంగాల రాజేందర్, రఘునందన్‌రెడ్డి, కళావతి, రమేశ్, మల్లికార్జున్, రాజేందర్, శోభన్‌బాబు పాల్గొన్నారు.

వైద్యులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

రఘునాథపల్లి, డిసెంబర్ 9: ప్రభుత్వ దవాఖానల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అదనపు కలెక్టర్ పిం కేశ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రా థమిక ఆరోగ్యం కేంద్రా న్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. దవాఖాన పరిసరాలను, సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్, ల్యాబ్‌ను పరిశీలించి రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం చేయించుకునే స్థోమత ఉండదని, ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందిని కోరారు. ఆసుపత్రిలో సుఖ ప్రసవాలు జరిగేలా చూడాలని ఆయన సూ చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ మోహ్సిన్, మండల వైద్యాధికారి కమల్‌హాసన్ పాల్గొన్నారు.

తాటిచెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నరికిన తాటి చెట్లను పరిశీలిస్తున్న గీత సంఘం నాయకులు

తరిగొప్పుల, డిసెంబర్ 9 : తాటి చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అంకుషాపూర్ గ్రామంలో కల్లుగీత కార్మికులకు చెందిన పది కల్లు పారే చెట్లను నక్క లింగయ్య అనే వ్యక్తి నరికేశాడని ఆరోపించారు. గీతవృత్తినే నమ్ముకుని జీవిస్తున్న గౌడ కులస్తులకు ఆధారమైన చెట్లను నరికిన వారిపై నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేయాలని ఉప్పలయ్య డిమాండ్ చేశారు. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయించి తాటి, ఈత, కర్జూర, గిరుక తాటిచెట్లను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండపల్లి శంకరయ్య, జిల్లా కమిటీ సభ్యులు బస్వగాని మహేందర్, బుసిగంపల చంద్రయ్య, బైరగోని వెంకటయ్య, వడ్లకొండ వెంకటేశ్, గొల్లపల్లి మురళీ, తరిగొప్పుల మండల అధ్యక్షుడు తాళ్లపల్లి పోశయ్య , నాగపురి భాస్కర్, నాగపురి సతీశ్, డొండెన సత్యనారాయణ, నాగపురి అంజయ్య, మల్లయ్య, సదానందం, చంద్రమౌళి, చెప్యాల రాజశేఖర్, మాటూరి రామస్వామి, గోనెపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

నేటి నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 8 : వేతనాలు పెంచాలని, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ నేపథ్యంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సో మవారం మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య, శివునిపల్లి పాఠశాలల సముదాయాల ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేశ్, స్టేషన్ ఘనపూర్ పాఠశాలల సముదాయాల ఇన్‌చార్జి హెచ్‌ఎం బీ శ్రీకాంత్‌కు సమ్మె నోటీసు ఇచ్చినట్లు సంఘం బాధ్యులు గోరంట్ల యాదగిరి, ప్రజ్ఞాపురం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీత, లవన్, జ్యోతి, తాటికొండ రమేశ్, రామతులసి, శ్రవణ్, రవి, సువర్ణ రాణి, శ్రీలత, వెంకటస్వామి, సంధ్య పాల్గొన్నారు

అంకుషాపూర్‌లో మాట్లాడుతున్న ఏసీపీ పార్థసారథి

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఏసీపీ

తరిగొప్పుల, డిసెంబర్ 9 : గంజాయి, గుడుంబా, గుట్కా వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని జనగామ ఏసీపీ పార్థసారథి అన్నారు. మండలంలోని అంకుషాపూర్‌లో సోమవారం రాత్రి నర్మెట సీఐ అబ్బయ్య నేతృత్వంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇళ్లను, వాహనాలను తనిఖీ చేశారు. అనుమతి లేకుండా నడుపుతున్న బైక్‌లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గ్రామాల్లో యువత సన్మార్గంలో నడువాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా జీవితాన్ని ఆనందంగా గడుపాలన్నారు. గ్రామాల అభివృద్ధికి యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. అనంతరం ధృవీకరణ పత్రాలు లేని తొమ్మిది ద్విచక్ర వాహనలకు జరిమానా విధించి, ఏడు వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బానోత్ శ్రీదేవి, హమీద్, నగేశ్, రాజశేఖర్, ఏఎస్సై రాజయ్య పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

వినతులు స్వీకరిస్తున్న రోహిత్‌సింగ్

జనగామ, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ) : ప్రజావాణి దరఖాస్తులపై ఆయా ప్రభుత్వశాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సూచించారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్ (స్థానిక సంస్థలు) రోహిత్ సింగ్ (రెవెన్యూ) అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించి సమస్యలు తెలుసుకుంటూ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారం కోసం అన్ని మండలాల తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడి సూచనలు చేశారు. ఈసందర్భంగా 65 అర్జీలను స్వీకరించిన అధికారులు వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. తన కుమారులు బాగోగులు చూడటం లేదని లింగాలఘనపురం మండలం నవాబుపేటకు చెందిన బూడిద యశోద ఫిర్యాదు చేశారు. తాను కొనుగోలు చేసిన భూమిని ఫోర్జరీతో సాదాబైనామా సృష్టించి తీసుకున్న పట్టా పాసు బుక్కును రద్దుచేయాలని కొడకండ్లకు చెందిన కాసాని చంద్రయ్య దరఖాస్తు చేసుకున్నారు. రికార్డులో ఉన్న తన భూమిని పట్టా చేయాలని లింగాలఘనపురంకు చెందిన గట్టగల్ల సురేష్ దరఖాస్తు చేశారు. తనకు డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేయాలని స్టేషన్ ఘనపూర్ మండలం రాఘువాపూర్‌కు చెందిన సింగారపు నవ్య వినతిపత్రం అందజేశారు. తమ వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని శివునిపల్లికి చెందిన పార్వతి, లలిత, అనిత వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డీఆర్‌డీఓ వసంత, డీపీవో స్వరూప, డీఎస్‌వో సరస్వతి, డీడబ్ల్యూవో ఫ్లోరెన్స్, డీఏవో రామారావునాయక్, అధికారులు పాల్గొన్నారు.